ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



యాదాద్రి భువనగిరి

5

శుక్రవారం 19 ఏప్రిల్ 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.150	218	248
సూర్యాపేట	రూ.130	230	260
నల్లగొండ	రూ.158	230	264

ఉష్ణోగ్రత గరిష్ఠం 43.0 । కనిష్ఠం 25.0

లోక్‌సభ ఎన్నికలు

తొలిరోజు నామినేషన్లు 7

» ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

» ఈ నెల 25వ తేదీ వరకు గడువు, 29న ఉపసంహరణ

నల్లగొండ, భువనగిరి అర్బన్, ఏప్రిల్ 18: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. రెండు పార్లమెంట్ స్థానాలకు తొలిరోజు ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి.

నల్లగొండ లోక్‌సభ స్థానానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన, భువనగిరి స్థానానికి జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే.జెండగే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. అనంతరం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. నల్లగొండలో తొలి రోజు నలుగురు అభ్యర్థులు ఆరు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నల్లగొండకు చెందిన మాజీ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరఫున ఆయన ప్రతిపాదకుడు మాదగోని శ్రీనివాస్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సోషలిస్టు పార్టీ (ఇండియా) తరఫున రచ్చ సుభద్రారెడ్డి ఒక సెట్ నామినేషన్‌ను, ప్రజావాణి పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. మొదటి రోజు ప్రధాన పార్టీ అయిన బీజేపీ అభ్యర్థి తరఫున ఆ పార్టీ నాయకులు నామినేషన్ దాఖలు చేశారు.

● భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తొలి రోజు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. అభ్యర్థులు భువనగిరిలోని కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి హనుమంతుకె.జెండెగకు నామినేషన్లను దాఖలు చేశారు. ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా బెతి సరేందర్ ఒక సెట్, మరో స్వతంత్ర అభ్యర్థి మర్రి స్వామి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మంచి రోజు చూసుకుని నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈనెల 20, 21, 22, 24 తేదీల్లో మంచి రోజు లు ఉండటంతో ఈ తేదీల్లో అత్యధికంగా నామినేషన్లు వేసే అవకాశం ఉంది. శుభఘడియలు ఉన్న రోజుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీ అనుచరగణంతో ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కాగా, నామినేషన్ల సందర్భంగా ఆర్వో కార్యాలయమైన కలెక్టరేట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు బందోబస్తులో పాల్గొన్నాయి. అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతించారు. అదేవిధంగా ప్రతీ అభ్యర్థికి మూడు వాహనాలకే అనుమతి ఇచ్చారు. నామినేషన్లకు ఈనెల 25వ తేదీ వరకు గడువు ఉంది. సెలవు రోజుల్లో మినహా మిగతా రోజుల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. ఈనెల 26న నామినేషన్లను పరిశీలించనుండగా, 29వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించేందుకు గడువు ఉంది. వచ్చే నెల 13వ తేదీన పోలింగ్ నిర్వహించనుండగా, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది.



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న ప్రజావాణి పార్టీ అభ్యర్థి లింగిడి వెంకటేశ్వర్లు

నామినేషన్ కౌంటర్ 1వ రోజు

నియోజకవర్గం	18న దాఖలు	గతంలో దాఖలు	మొత్తం
నల్లగొండ	4	0	4
భువనగిరి	3	0	3
మొత్తం	7	0	7

● క్యామ, కంచర్లకు బీఫాంలు అందజేసిన కేసీఆర్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీచేస్తున్న క్యామ మల్లేష్, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నా కంచర్ల కృష్ణారెడ్డికి గురువారం హైదరాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫాంలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీ్‌షరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద పోలీసుల బందోబస్తు

గురువారం గరంగరం

మాడ్గులపల్లిలో 45.2డిగ్రీలు ● రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత నమోదు ● రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



మాడ్గులపల్లి / నిడమనూరు / వలిగొండ / నేరేడుచర్ల, ఏప్రిల్ 18: ఉమ్మడి నల్లగొండ జిల్లా గురువారం నిప్పుల కొలిమిలా మారింది. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలో 45.2 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదుకాగా, వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఎండతీవ్రత ఇంకా రెండురోజులు పెరిగే అవకాశం ఉందని సూచించింది. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని 18 ప్రాంతాల్లో 44డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెద్దవీడులో గరిష్ఠంగా 44.7డిగ్రీలు, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బిజిలాపూర్‌లో గరిష్ఠంగా 43.4డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల తీవ్రతకు రహదారులపై అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. ఉదయం 8గంటల నుంచే భానుడు ప్రతాపం చూపిస్తుండటంతో జనం బయటకు రావడంలేదు. నల్లగొండ జిల్లా నిడమనూరులో ఈ ఏడాది కూడా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గతేడాది మేలో నిడమనూరులో రికార్డుస్థాయిలో 49.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. ఈ నెలలో మూడు పర్యాయాలు 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. ఇదిలాఉండగా యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండలో ఓ కూలీ వడదెబ్బతో మృతిచెందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా శ్రీపారు గ్రామానికి చెందిన అలగంజి నాగరాజు(50) చేపల చెరువులో కూలి పని చేస్తూ వడదెబ్బకు గురై మృతి చెందాడు. నాగరాజుకు అవివాహితులైన ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఐదోతరగతి విద్యార్థినులు వాంతులు చేసుకోగా మొదట ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం సాయంత్రం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిండంతో కుదుటపడ్డారు.

మనకు దక్కేనా?



» ఓట్ల లెక్కల్లో అభ్యర్థులు

» గెలుపుకోసం వ్యూహాలు

» గత ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న నేతలు

» అసెంబ్లీ, లోక్‌సభకు ఓటింగ్ సరళిలో తేడా

» ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన పార్టీల యత్నం

» ఓటర్ల మనోగతంపైనే అందరి దృష్టి

నల్లగొండ, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల సమరం వేడెక్కింది. గురువారం నామినేషన్ల ఘట్టం మొదలైంది. బరిలో నిలిచిన ప్రధాన పార్టీలు, ప్రధాన అభ్యర్థులు విజయం కోసం పావులు కదుపుతున్నారు. అసెంబ్లీల వారీగా పరిస్థితిని సమీక్షించుకోవడంతో పాటు విజయానికి సాధించాల్సిన ఓట్లపై లెక్కలు కడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు, పార్లమెంట్ ఎన్నికలకు వస్తున్న తేడాలను గమనిస్తూ ఈసారి ఎలాంటి పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తిగా రాష్ట్ర పరిస్థితులు, స్థానిక నియోజకవర్గ అభ్యర్థుల పనితీరు ఆధారంగానే జరిగితే, లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి జాతీయ పరిస్థితులు, జాతీయ పార్టీల మేనిఫెస్టోలు, నినాదాలు ఎన్నికలను ప్రభావం చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో రెండుసీట్లలోనూ గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ బలాబలాలను సమీక్షించుకుంటూ ప్రత్యర్థుల పరిస్థితిని అంచనావేస్తున్నాయి.

అసెంబ్లీ ఎన్నికల సరళిని విశ్లేషిస్తూ..

ఉమ్మడి జిల్లాలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించగా, బీఆర్ఎస్ రెండు సీట్లలో మాత్రమే గెలిచింది. బీజేపీ కనీస ప్రభావం కూడా చూపలేకపోయింది. అయితే లోక్‌సభకు వచ్చేసరికి జిల్లాలో అసెంబ్లీ ఒరవడిని కొనసాగించి రికార్డు మెజార్టీ సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల ఆదరణ పొంది కాంగ్రెస్‌ను వెనక్కినెడతామనే విశ్వాసంలో బీఆర్ఎస్ ఉంది. అదే సమయంలో కేంద్రంలో మోదీ ప్రభుత్వ విజయాలతో ఉమ్మడి జిల్లాలోనూ రెండు సీట్లు తమవేనని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ పరిధిలోని నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు 7,66,069 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థులకు 4,78,631 ఓట్లు, బీజేపీకి 73,449 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు 2,87,438 ఓట్లు అదనంగా వచ్చాయి. భువనగిరి లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థులకు 8,16,241 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థులకు 5,59,396 ఓట్లు, బీజేపీ అభ్యర్థులకు 73,181 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌కు 2,56,845 ఓట్లు అదనంగా లభించాయి. అయితే అసెంబ్లీ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు ఓటర్ల ఆలోచనా విధానంలో మార్పు ఉటుందనే విషయం గత ఎన్నికల ద్వారా తెలుస్తోంది. లోక్‌సభకు వచ్చేసరికి ప్రజలను ప్రభావితం చేసే అంశాలు మారుతున్నాయని, ఓట్లు రాబట్టడంలో పార్టీల వైఖరి కూడా మారుతోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఫలితం ఎలా ఉంటుందోననే అంశం ఆసక్తిరేపుతోంది.

గత ఎన్నికల్లో మారిన సీన్

అసెంబ్లీకి 2018లో ఆరునెలల తేడాతో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పులో తేడా కనిపించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ పరిధిలో బీఆర్ఎస్‌కు 6,06,215 ఓట్లు దక్కితే, హుజూర్‌నగర్ మినహా ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపొందారు. 2019 లోక్‌సభకు వచ్చేసరికి 5,00,346 ఓట్లు మాత్రమే ఆ పార్టీ సాధించగా, ఎంపీ సీటును గెలవలేకపోయింది. కాంగ్రెస్ అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో 5,06,34 ఓట్లతో ఒక్క హుజూర్‌నగర్ స్థానం మాత్రమే గెలవగా, లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి 20వేల పైచిలుకు ఓట్లు అదనంగా సాధించి 5,26,028 ఓట్లు పొందడమే కాకుండా ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపొందారు. బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 65,690 ఓట్లు వస్తే, లోక్‌సభకు వచ్చేసరికి 52,709 ఓట్లు మాత్రమే దక్కాయి. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోనూ దాదాపు ఇదే సరళి కొనసాగింది. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికల్లో 5,95,503 ఓట్లు బీఆర్ఎస్‌కు వస్తే, మునుగోడు మినహా మిగిలిన ఆరు ఎమ్మెల్యే సీట్లు గెలుపొందారు. అదే 2019 లోక్‌సభకు వచ్చేసరికి ఆ పార్టీకి దాదాపు 70వేల ఓట్లు తగ్గి, 5,27,756 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 5,37,374 ఓట్లు దక్కగా, లోక్‌సభకు వచ్చేసరికి ఓట్లు స్వల్పంగా తగ్గి, 5,32,795 దక్కాయి. కానీ, ఎంపీ సీటు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందారు. బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 40,276 ఓట్లు వస్తే, పార్లమెంట్‌కు వచ్చేసరికి 65,451 ఓట్లు దక్కాయి.

2014 జమిలీ ఎన్నికల్లోనూ తేడాలు

2014లో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గుత్తా సుఖేందర్‌రెడ్డి గెలిస్తే, భువనగిరి స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ గెలిచారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలో ఏడు సీట్లకు సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ గెలుపొందగా, దేవరకొండలో కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ గెలుపొందితే, మిగిలిన ఐదు సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. భువనగిరి పరిధిలోని ఏడు సీట్లలో నకిరేకల్ మాత్రమే కాంగ్రెస్ గెలిస్తే, జనగామలో బీజేపీ మిత్రపక్షం టీడీపీ గెలుపొందింది. మిగిలిన ఐదు సీట్లలో బీఆర్ఎస్ విజయం సాధించింది. నల్లగొండ లోక్‌సభ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు 4,41,254 ఓట్లు దక్కితే, ఎంపీ అభ్యర్థి సుఖేందర్‌రెడ్డికి 31వేలు అదనంగా 4,72,093 ఓట్లు వచ్చాయి. టీడీపీ-బీజేపీ కూటమి అభ్యర్థులకు 2,39,156 ఓట్లు రాగా, లోక్‌సభకు బరిలో నిలిచిన కూటమి అభ్యర్థి తేరా చిన్నపరెడ్డికి 50వేల ఓట్లు అదనంగా 2,78,937 ఓట్లు దక్కాయి. బీఆర్ఎస్ అభ్యర్థులకు అసెంబ్లీ ఎన్నికల్లో 2,77,826 ఓట్లు వస్తే, లోక్‌సభ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి స్వల్పంగా తగ్గి 2,60,677 ఓట్లు మాత్రమే లభించాయి. భువనగిరి లోక్‌సభ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు 3,25,094 ఓట్లు దక్కితే, లోక్‌సభకు వచ్చేసరికి ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 90వేల పైచిలుకు ఓట్లు అదనంగా మొత్తం 4,17,751 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థులకు అసెంబ్లీ ఎన్నికల్లో 4,48,599 ఓట్లు వస్తే, లోక్‌సభ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు 4,48,245 ఓట్లు వచ్చాయి. బీజేపీ-టీడీపీ కూటమి అభ్యర్థులకు అసెంబ్లీ ఎన్నికల్లో 1,98,095 ఓట్లు రాగా, కూటమి ఎంపీ అభ్యర్థి నల్లు ఇంద్రసేనారెడ్డికి స్వల్పంగా తగ్గి 1,83,217 ఓట్లు మాత్రమే లభించాయి. ఇలా జమిలి ఎన్నికల్లో సైతం ఓటర్లు స్పష్టమైన భేదాన్ని చూపారు.

పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారం

● నియంత కేసీఆర్ పాలన పాపాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి

● కవితతోపాటు కేటీఆర్, హరీష్‌రావు జైలుకు వెళ్లడం ఖాయం

● ఇక రాష్ట్రంలో కేసీఆర్ దుకాణం బంద్ అయినట్లే

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పక్కన అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

7

సీఎం రేవంత్‌రెడ్డి

ముమ్మాటికీ బీజేపీ మనిషే

● నన్ను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదు

● నల్లగొండ జిల్లా రైతులను మోసం చేశారు

● నోరు అదుపులో పెట్టుకోకపోతే ఊరుకునేది లేదు

● సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



నల్లగొండలో విలేకరులతో మాట్లాడుతున్న జగదీష్‌రెడ్డి

7

భూదానోద్యమంతో పోచంపల్లికి ఖండాంతర ఖ్యాతి

● వినోబాభావే ఆశయాలు అందరికీ ఆచరణీయం ● గాంధీగ్లోబెల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు గున్నా రాజేందర్‌రెడ్డి ● ఘనంగా భూదాన్ జయంతి ఉత్సవం

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 18: ప్రపంచ చరిత్రలోనే భూదానోద్యమం విజయవంతంగా జరిగిందని, భూదానోద్యమం బహుళ ప్రయోజనకారిగా మారిందని భూదాన్‌యజ్ఞ బోర్డు చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని భూదాన్‌గంగోత్రి ప్రాంగణంలో భూదాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూదానోద్యమపిత ఆచార్య వినోబాభావే, ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే ఆశయాలు నేటికీ ఆచరణీయమన్నారు. వినోబాభావే ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బీబీనగర్‌లో ఎయిమ్స్‌కు భూదాన్‌భూమిని అప్పగించినట్లు తెలిపారు. కుంట్లూరు నుంచి కూకట్‌పల్లి వరకు భూమిలేని పేదలకు భూములు పంపిణీ చేసినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన విద్యా, వైద్య, జాతీయ భద్రతామండలి, విద్యుత్ సంస్థలకు సైతం భూదాన్ భూములను అప్పగించినట్లు తెలిపారు. అనేక సేవా కార్యక్రమాలతో రాజకీయాలకతీతంగా భూదాన్‌బోర్డు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ద్వారా మహాత్మాగాంధీ, వినోబాభావే ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో 2012లో రూ.50లక్షల నిధులతో వినోబా మందిరం నిర్మించామన్నారు. భూదాన్‌యజ్ఞ బోర్డు ద్వారా భూదాన్‌భూములను పరిరక్షించేందుకు అన్ని విధాలుగా కృషి చేశానన్నారు. హింస ద్వారా ఏమీ సాధించలేమని ఆనాడే వినోబాభావే చాటి చెప్పారన్నారు. ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమాల్లో గాంధీ గ్లోబెల్ ఫ్యామిలీ ప్రతినిధులు యానాల ప్రభాకర్‌రెడ్డి, గోనారెడ్డి, ఏలె భిక్షపతి, కర్నాటి అంజమ్మ, మాజీ ఎంపీపీ సార సరస్వతీ బాలయ్యగౌడ్, మాజీ సర్పంచు నోముల గణేష్, తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, భూదాన్‌పోచంపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేష్‌గౌడ్, వినోబా సేవా సమితి నాయకులు కొయ్యడ నర్సింహగౌడ్, వేశాల మురళీ, ఇబ్రహీంపట్నం అంజమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.



వినోబాభావే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాజేందర్‌రెడ్డి

ఎన్నికల ఖర్చు వివరాలు నమోదు చేయాలి

వ్యయ పరిశీలకులు రాఖేష్, సాయన్ దేబర్మ

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 18: అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని భువనగిరి లోక్‌సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు కుమార్ రాకేష్ రంజన్ (ఐఆర్ఎస్), సాయన్ దేబర్మ (ఐఆర్ఎస్) సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం వ్యయ పరిశీలనకు సంబంధించి అన్ని విభాగాల టీంలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల నగదు, మద్యం బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలిచి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 'సీ' విజిల్ యాప్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. భువనగిరి, జనగాం డీసీపీలు రాజేష్‌చంద్ర, సీతారాంలు బందోబస్తు చర్యలను వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.బెన్ షాలోమ్, కే.గంగాధర్, భువనగిరి ఆర్డీవో పి.అమరేందర్, జనగాం ఏసీపీ కార్తీక్, వ్యయ పరిశీలన నోడల్ అధికారి రాజేశ్వర్‌రెడ్డి, పోలీసు, సీజీఎస్టీ అధికారులు, అకౌంటింగ్ టీంలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాఖేష్ రంజన్

ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

● జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి అశోక్



పరికరాలను పరిశీలిస్తున్న అశోక్

చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 18: వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగేందుకు అవకాశాలు ఉంటాయని, ముందు జాగ్రత్త చర్యలతోనే ప్రమాదాలను నిరోధించుకోవాలని జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి అశోక్ అన్నారు. జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాల్లో భాగంగా గురువారం చౌటుప్పల్ మునిసిపాలిటీలోని దివీస్ పరిశ్రమలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది తోపాటు దివీస్ పరిశ్రమలోని అగ్నిమాపక విభాగం కార్మికులు సంయుక్తంగా చేపట్టిన మాక్‌డ్రిల్ ఆకట్టుకుంది. పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి తీసుకోవాల్సిన తక్షణ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవడంలో దివీస్ పరిశ్రమను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈహెచ్ఎస్ జీఎం బాలకిషోర్, ఏజీఎం ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.


PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business **Sri. Nehuri Venkat Reddy, S/o. N.Bhupal Reddy,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. **All that the Open Plot No.1260/West Portion, in Survey No.349/AA/4, 364/A/1, 364/A/2, 364/AA, 365/AA, 363/E, 363/A, 365/A, 347, 367/A, 367/A/1, 366/A, 348/AA, 349/A, 381/A, 366/A, 368/A, 380/A, 364/A/1, 364/A/2, 364/AA, 349/AA/2, 363/AA, 364/A, 349/AA/3, 363/A, 363/A, 365/A, 347/A, 366/AA/1, 349/AA1, 363/EE, 362/E, 368/A2, 368/AA/2, 366/AA/3, 366/AA/4, 367/AA, 368, 380 & 381/AA, admeasuring 100 Sq.yards or 83.6 Sq.mtrs, Situated at Sun City Emerald, Ikkurthi Village and Grampanchayath, Motakondur Mandal, Yadadri Bhongir District and Bounded as follows:- NORTH: 40' Wide Road, SOUTH: Plot No.1267, EAST: Plot No.1260/East Portion, WEST: Plot no.1261**

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- **S.SRINIVAS RAO, A.SUPRIYA**
ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

RE RELEASING ON TODAY
ADVANCE BOOKING FULL SWING



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.30,3.00,6.30,9.30

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45pm
ఎంజేఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45pm
మెట్రో 70ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30
అల్ఫా 70ఎంఎం - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00

PRK FILMS 8919077130/9154578901

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

RAAMA FILMS 98490 10099

ALL MULTIPLEX RATE 150/- PER TICKET నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 2.30,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 6.20pm ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40am

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

BLOCKBUSTER RATINGS FOR THE BLOCKBUSTER BOYS



NOW IN THEATRES

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సామిల్లు, టింబర్ డిపో యజమానులు అనుమతి తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్

నల్లగొండ, ఏప్రిల్ 18: సామిల్లు, టింబర్ డిపో యజమానులు ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని నల్లగొండ జిల్లా అటవీశాఖ అధికారి పెట్ల రాజశేఖర్ అన్నారు. జిల్లా అటవీశాఖ కార్యాలయంలో సామిల్లు, టింబర్ డిపో యజమానులతో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ రేంజ్ పరిధిలో టేకు కర్రను రవాణా చేసే విషయంలో నిబంధనలకు అనుగుణంగా అనుమతి పొందాలన్నారు. టేకు కర్రకు సంబంధించి రౌండ్ సైజులో రవాణా చేసేటప్పుడు గతంలో ఇచ్చిన ఫాం-2కు పర్మిట్ బదులుగా ఎన్‌టీపీఎస్ సిస్టమ్‌కు ప్రకారం ఆన్‌లైన్‌లో పర్మిట్ కోసం డిపో యజమానులు సొంతంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని ఎఫ్ఆరోవోకు సమాచారం అందించాలని అన్నారు. ఎఫ్ఆర్‌వో నుంచి ఎఫ్‌డీవో, డీఎఫ్‌వో అనుమతి కోసం పంపిస్తారని ఆ తర్వాత డీఎఫ్‌వో స్క్రూట్నీ చేసి ఆమోదం తెలియజేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఎఫ్ఆర్‌వో ఎం.బాచిరెడ్డి, డిప్యూటీ ఆర్‌వో వి.శేఖర్‌రెడ్డి, వాసుదేవ్, ఎం.భాస్కర్ రావు, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మనిలాల్ పటేల్ పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 6.00,9.15
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.45pm శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20am
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.25pm మీరజ్ సినిమాస్ - బాలానగర్ 11.00am

SRIMANI ENTERTAINMENTS 9849703118

నేడే బ్రహ్మాండమైన విడుదల



SRI VEERABHADRA FILM DISTRIBUTORS

విజయవంతమైన 4వ వారం
SHATTERING RECORDS



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.15,2.30,6.00,9.15

నేడే బ్రహ్మాండమైన విడుదల



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30am

ONE MEDIA (GANESH) 9296509333

విజయవంతమైన 2వ వారం



అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
11.30,2.30,6.30,9.30 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 3వ వారం
SUMMER FAMILY ENTERTAINER



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

బీబీనగర్ ఎయిమ్స్‌లో రక్తశుద్ధి సేవలు



మాట్లాడుతున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, ఏప్రిల్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థ(ఎయిమ్స్)లో హీమోడయాలసిస్ (రక్త శుద్ధి) సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు డైరెక్టర్ వికాస్‌భాటియా తెలిపారు. గురువారం ఈ మేరకు నెఫ్రాలజీ విభాగంలో హీమోడయాలసిస్ యూనిట్ ఏర్పాటు కోసం డైరెక్టర్ భాటియా సంబంధిత విభాగాల అధిపతులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హీమోడయాలసిస్ సేవల ఆవశ్యకతను గుర్తించినట్లు తెలిపారు. ఇంత కాలం ఈ సేవలు అందుబాటులో లేని కారణంగా ఎయిమ్స్‌కు వచ్చిన రోగులను ఇతర ప్రాంతాలకు పంపించామని, అయితే ప్రస్తుత సేవలు అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల రోగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇందుకోసం అదనంగా సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. యూనిట్లలో ఐదు హీమోడయాలసిస్ మిషన్లు, ఒక ఆర్వో సిస్టం, ఐదు ఐసీయూ బెడ్లు, మూడు మానిటర్లు, ఈసీజీ అందుబాటులో ఉంటాయన్నారు. అదనంగా వాస్కులర్, యాక్సెస్ ప్రక్రియ కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ కల్యాణి సూర్య ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

వలిగొండ, ఏప్రిల్ 18: యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి శివాలయాల దేవాలయాల నిధులు దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ మత్స్యగిరి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ శంకరయ్య, రమేష్, సత్తయ్య, నర్సింహ, సురేందర్, గోపాల్ గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. సుమారుగా రూ.35లక్షల చందాల నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఆ నిధులకు బాధ్యులైన ముద్దసాని లక్ష్మారెడ్డి, రఘుపతిరెడ్డి, రామచంద్రారెడ్డిలను ఐదు సంవత్సరాల నుంచి లెక్క చూపాలని గ్రామస్థులు అడిగినా వారిని నుంచి సరైన సమాధానం రావడం లేదన్నారు. నిర్మాణాలు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయని ఆరోపించారు.

రూ.1.64లక్షల నగదు పట్టివేత

మోతె, ఏప్రిల్ 18: సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని మామిళ్ల గూడెం(సింగరేణిపల్లి)టోల్‌గేట్ వద్ద వాహన తనిఖీల్లో పోలీసులు గురువారం రూ. 64వేలు స్వాధీనం చేసుకున్నారు. ఏపీ 20 ఎస్ 5114 గల బైక్‌పై ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోహిమూరు గ్రామానికి చెందిన నక్కబోయిన క్రిష్ణయ్య రూ.64, గడ్డం నాగేశ్వరరావు రూ.లక్ష నగదును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

లైంగికదాడి కేసులో 20 సంవత్సరాల జైలు

నల్లగొండ, ఏప్రిల్ 18: బాలికపై లైంగికదాడి కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు సాధారణ జైలుశిక్ష శిక్ష, రూ.10లక్షల పరిహారం చెల్లించాలని నల్లగొండ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి. తిరుపతి గురువారం తీర్పు ఇచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఛార్‌కొండ మండలంలోని మర్రిపల్లి తండాకు చెందిన ఆంగోతు వినోద్ ఆయుర్వేద మందులు విక్రయించేవాడు. ఇతనికి బంధువులైన డిండి మండలం సమీపంలోని తండాకు చెందిన బాలిక(9తరగతి)తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో 2022 జూన్ 3వ తేదీన వినోద్ సదరు బాలికకు మాయ మాటలు చెప్పి ప్రేమ పేరుతో మోసం చేసి కిడ్నాప్ చేశాడు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో గల ఓ గదిలో బంధించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కన్పించడంలేదని ఆమె తల్లిద ండ్రులు 2022 జూన్ 7వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసుల కేసు నమోదు చేసుకున్నారు. చివరకు బాలిక అతడి నుంచి 2023 ఫిబ్రవరి 20వ తేదీన తప్పించుకొని తల్లిదండ్రుల వద్దకు చేరింది. జరిగిన విషయాన్ని వారికి చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. నిందితుడు వినోద్‌పై అప్పటి విచారణ అధికారి, సీఐ పరిషరాములు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేసి సరైన సాక్ష్యాలు సమర్పిం చారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన జడ్జి పై విధంగా తీర్పు చెప్పారు.

ఐకేపీ కేంద్రంలో 36ధాన్యం బస్తాలు చోరీ

శాలిగౌరారం, ఏప్రిల్ 18: నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని భైరవునిబండ ఐకేపీ కేంద్రంలో కాంటా వేసిన 36 ధాన్యం బస్తాలు చోరీకి గురయ్యాయి. బాధితుడు ఏమిరెడ్డి నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... భైరవునిబండ గ్రామానికి చెందిన నర్సిరెడ్డి తన పొలంలో సేద్యం చేసిన ధాన్యాన్ని బుధవారం సాయంత్రం భైరవునిబండ ఐకేపీ కేంద్రంలో హమాలీలు 259 బస్తాలు కాంటా వేశారు. చీకటి కావడంతో నిర్వాహకులు గురువారం ఉదయం లెక్క చేద్దామని వెళ్లిపోయారు. గురువారం ఉదయం ఐకేపీ కేంద్రం నిర్వాహకులు ఫోన్ చేసి 223 బస్తాలే ఉన్నాయని తనకు చెప్పారని రైతు ఏమిరెడ్డి నర్సిరెడ్డి తెలిపారు. 36 ధాన్యం బస్తాలు చోరీకి గురయ్యాయని రైతు వాపోయాడు. ఐకేపీ కేంద్రం నిర్వాహకులు తనకు న్యాయం చేయాలని రైతు డిమాండ్ చేశాడు.

శ్రీవేంకటేశ్వర రైస్‌మిల్లుపై కేసు నమోదు

కోదాడ రూరల్, ఏప్రిల్ 18: సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కొమరబండ శ్రీవేంకటేశ్వర పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లు యజమాని నీలా సత్యనారాయణపై కేసు నమోదైంది. కస్టం మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యాన్ని మూడు సీజన్లుగా బియ్యం ఇవ్వకుండా పెద్దమొత్తంలో ప్రభుత్వానికి బకాయి పడ్డాడు. దీంతో రాష్ట్ర సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులు మిల్లులో రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించారు. మొదట మిల్లు యజమానిని అదుపులోకి తీసుకొని విచారించాలని అధికారులు భావించినా మిల్లు యజమాని పరారీలో ఉండడంతో అతనిని మిల్లుకు రప్పించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మొత్తం మూడు బృందాలుగా వచ్చిన అధికారులు కోదాడలోని అతని ఇల్లు, కళాశాలతో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కూడా గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో అధికారులు యజమాని లేకపోయినా రాత్రి 12గంటల వరకు సోదాలు నిర్వహించి ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యంలో ఆయన ప్రభుత్వానికి ఇచ్చిన బియ్యం పోనూ సుమారు రూ.80 కోట్ల మేర సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు బకాయి పడినట్లు విచారణలో తేలింది. దీంతో మిల్లు యజమాని నీలా సత్యనారాయణపై సూర్యాపేట సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మేనేజర్ రాములు కోదాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ రైస్‌మిల్లు 2022-23లో ఖరీఫ్‌లో 23,325 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం మిల్లుకు కేటాయించింది. 15,628 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, 7,067టన్నులు మాత్రమే ఇచ్చారు. 8,607టన్నుల బియ్యం బకాయి ఉంది. రబీలో 15,535టన్నుల ధాన్యం కేటాయించగా, 10,408 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, 200టన్నులు మాత్రమే ఇచ్చాడు. ఇంకా 10,208 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. ఈ రెండు సీజన్లలో సివిల్ సప్లై కార్పొరేషన్‌కు ధాన్యం తీసుకుని బియ్యం ఇవ్వకపోయినా ప్రభుత్వం తిరిగి 2023-24 సంవత్సరం ఖరీఫ్‌లో 4,102 టన్నుల ధాన్యాన్ని కేటాయించింది. ఇందుకు 2,748 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, 261 టన్నులు మాత్రమే ఇచ్చారు. ధాన్యంలో ప్రతి సీజన్‌లో 20శాతం కూడా బియ్యం ఇవ్వలేదని విచారణలో తేల్చారు. ఈ విషయంలో గతంలో ఇక్క డ పని చేసిన జిల్లాస్థాయి అధికారులు పెద్దమొత్తంలో అవినీతికి పాల్పడినట్లు విచారణలో తేలింది. ఓ జిల్లాస్థాయి అధికారికి మిల్లు యజమాని కారు బహుమతిగా ఇచ్చినట్లు తెలిసింది. నూతనంగా వచ్చిన ప్రభుత్వం కస్టం మిల్లింగ్ కోసం సేకరించిన ధాన్యం మిల్లు యజమానులు కస్టం మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యానికి ఇంతవరకు బిల్లులు ఇవ్వకపోవడంతో మిల్లులో ఉన్న ధాన్యం జప్తు చేసి, ధాన్యం అమ్ముకున్న మిల్లర్ల ఆస్తులు, మిల్లులను జప్తు చేయాలని ఆదేశించింది.

రఘురాం రైస్‌మిల్లులోనూ తనిఖీలు

నాగారం: సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని ఈటూరు రెవెన్యూ శివారులో ప్రగతినగర్ సమీపం వద్ద ఉన్న రఘురాం రైస్‌పార్‌బాయిల్డ్ మిల్లులో సూర్యాపేట జిల్లాసివిల్ సప్లయ్ అధికారులు, రెవెన్యూ యంత్రాగం కలిసి ఈ నెల 15వ తేదీన తనిఖీలు చేశారు. సీఎంఆర్ రైస్ బియ్యం 10లక్షల గన్నీ బ్యాగులకు పైగా సివిల్ సప్లయ్‌కి ఇవ్వకుండా మిల్లు యాజమాని ఇమ్మడి సోమనర్సయ్య బయటకు విక్రయించి డిపాల్టర్‌గా మారడంతో కలెక్టర్ ఆదేశాలతో అదనపు కలెక్టర్ ప్రియాంక నేతృత్వంలో మిల్లులో సోదాలు నిర్వహించారు. గురువారం మరోసారి సివిల్ సప్లయ్ అధికారలు మిల్లులో సోదాలు నిర్వహించి రికార్డులు స్వాధీనం చేసుకుని మిల్లులో ఉన్న ధాన్యం నిల్వలు, సీఎంఆర్ రైస్ లెక్కలు తేల్చేపనిలో ఉన్నారు. రైస్‌మిల్లు యాజమాని ఇమ్మడి సోమనర్సయ్యను సివిల్ సప్లయ్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రైస్‌మిల్లులో జరిగిన అవకతవకలపై పూర్తి నివేదికను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు సివిల్ సప్లయ్ డీఎం తెలిపారు. తహసీల్దార్ బ్రహ్మయ్య సమక్షంలో సివిల్ సప్లయ్ అధికారులు సోదాలు నిర్వహించి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో సూర్యాపేట ఆర్డీవో, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి, డీఎం సివిల్ సప్లయ్, ఏడీఎం మార్కెటింగ్, జడ్పీసీఈవో, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ, ఏప్రిల్ 18 : నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి రఘువీర్ రెడ్డిని దేశంలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కోదాడలో ఎన్నికల ప్రచార ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్ల నుంచి కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో తాను, పద్మావతిరెడ్డి నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. తన సేవలతో ఇక్కడి ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజల మనస్సును చూరగొన్నానని తెలిపారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, తనను 50 వేల పైగా మెజార్టీ ఇచ్చి ప్రజలు దీవించారన్నారు. రాష్ట్రంలోనే కోదాడను ఉన్నతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్ది ప్రజలకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఇండియా కూటమికి సీపీఐ, సీపీఎంలు మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థి సంఘాలు, మేధావులు ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలన్నారు. విభజించు, పాలించుసూత్రాన్ని అమలుచేస్తున్న బీజేపీని చిత్తుగా ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఒక్క ధాన్యం గింజ కూడా ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధరకు విక్రయించాల్సిన అవసరం రైతులకు లేదన్నారు. ఎవరైనా తక్కువ ధరకు తీసుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో మరమ్మతులు లేక నిలిచిన ఎత్తిపోతల పథకాలను అందుబాటులోకి తెచ్చి ప్రతీ ఎకరాకు నీరందిస్తామన్నారు. రూ.8 కోట్లతో ఆర్‌అండ్‌బీ అతిథిగృహాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. కోదాడలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.230 కోట్లు కేంద్రం మంజూరు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం అభివృద్ధి పథకాలను వేగవంతం చేస్తామన్నారు. జిల్లా సమస్యల సాధనకు, నిధుల మంజూరుకు రఘువీరారెడ్డిని గెలిపించాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. దేశంలోనే రావి నారాయణరెడ్డి తరహాలో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించనున్నట్లు తెలిపారు.



సభలో మాట్లాడుతున్న సీఎల్పీ మాజీ నాయకుడు జానారెడ్డి

సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం : మాజీ మంత్రి జానారెడ్డి

దేశంలో సుస్థిరపాలన, సుపరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని సీఎల్పీ మాజీ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎవరినీ భయపెట్టిన దాఖలాలు లేవన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పాలనలో ప్రతి ఒక్కరినీ భయపెట్టిన సందర్భాలే ఉన్నాయని ఆరోపించారు. 2023లో క్రాప్ హాలిడే ప్రకటించి కరువు తెచ్చిన బీఆర్‌ఎస్ దానిని కాంగ్రెస్‌పై నెట్టటం ఎంతవరకు సరైందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో నాలుగేళ్ల ఖరీఫ్, రెండు ఏళ్ల రబీలో కరువు నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలే అయిందని, ఈ 100 రోజుల పాలనలో కరువు నెలకొందని బీఆర్‌ఎస్ చెప్పటం సిగ్గు చేటు కాదా అన్నారు. బీజేపీ ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఈడీ ప్రయోగించి, విపక్షాలను భయపెడుతున్న బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో సాగర్ ఎమ్మెల్యే జయవీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని బాబు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మహబూబ్‌జాని, సామినేని ప్రమీల, అల్తాఫ్ హుస్సేన్, గన్నా చంద్రశేఖర్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వంగవీటి రామారావు, సామినేని ప్రమీల, నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించాలి : ఎమ్మెల్యే పద్మావతి



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. అభివృద్ధే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందని, ఆ దిశగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందన్నారు. ఎంపీగా ఉత్తమ్‌గా ఉన్నప్పుడు బీఆర్‌ఎస్ కోదాడ నియోజకవర్గానికి నిధులు ఇవ్వకపోయినా ఆయన నీరు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కాంగ్రెస్‌తోనే నెలకొంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిపించి, ఇండియా కూటమి అధికారంలోకి వచ్చే దిశగా, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. రఘువీరారెడ్డిని గెలిపించుకుంటే అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

రైల్వేలైన్ ఏర్పాటుకు, హైవే విస్తరణకు కృషి చేస్తా: రఘువీరారెడ్డి



ఎంపీగా గెలిపిస్తే హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి విస్తరణతో పాటు అదే మార్గంలో రైల్వేలేన్ ఏర్పాటుకు కృషి చేస్తానని నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో నల్లగొండ జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. ఎంపీగా గెలిపిస్తే జిల్లాలోని అన్ని పథకాలను అమలు చేయటమే కాక ప్రాజెక్టులను పూర్తి చేసి, గత బీఆర్‌ఎస్ పాలనలో వెనుకబడిన ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తానన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు తమ హయాంలో ఏంచేశారో చెప్పకుండా ఓట్లు అడుగుతున్నారని, హామీలు అమలు చేయని వారికి ఓటు వేయవద్దన్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని విధ్వంసం చేస్తున్న ఆ పార్టీలకు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారం



మునుగోడులో జరిగిన భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునుగోడు, ఏప్రిల్ 18: లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని ప్రతిపక్షాలు ప్రధానంగా బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న ప్రచారాలు పచ్చి అబద్ధాలని, పదేళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే, కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడులో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బీఆర్‌ఎస్, బీజేపీ పోటీనే కాదన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కాదు.. భారీ మెజార్టీ కోసం ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అధిక మెజార్టీ తీసుకురావాలన్న దానిపై పోటీ పడుతున్నామని, ఏ నియోజకవర్గం నుంచి అధిక మెజార్టీ వస్తే ప్రభుత్వం నుంచి రూ.100కోట్లు నిధులు అభివృద్ధి కోసం అదనంగా కేటాయించనున్నట్లు చేసిన ప్రతిపాదనకు అందరు ఎమ్మెల్యేలు ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల ఆయన అభినందించారు. గతంలో కేసీఆర్ నియంతగా సాగించిన కుటుంబ పాలనలో చేసిన పాపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. ఇప్పటికే కేసీఆర్ కూతురు లిక్కర్ కేసులో జైలుకు వెళ్లిందని, ఆయనతో పాటు కొడుకు,న అల్లుడుతో పాటు పలువురు ముఖ్యనేతలు సైతం జైలుకు వెళటం ఖాయమన్నారు. దీంతో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ఖాళీ అయిందని, ఇక కేసీఆర్ దుకాణం బంద్ అయినట్టేనని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి శిష్యుడిగా ముద్రపడిన చామలను గెలిపించాలని తనకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారన్నారు. తనకు కుట్రలు కుతంత్రాల రాజకీయాలు లేవని. ముక్కుసూటిగా మాట్లాడుతానన్నారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణకుమార్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలు కలిసి మునుగోడు గడ్డపై ఏర్పాటు చేసిన ఒకే వేదికలో ఉండటం చూస్తుంటే పండుగ వాతావరణం ఉందన్నారు. పార్టీలో పనిచేసే కార్యకర్తలకు మాత్రమే గుర్తింపు ఉంటుందన్నారు. ఏఐసీసీ నాయకుడు రోహిత్ చౌదరి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్‌ఎస్‌లు పదేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్, భువనగిరి, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేల్, మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడారు. బీఆర్‌ఎస్, బీజేపీలు మిత్రులేనని, రాత్రిపూట దోస్తానం.. పగటి పూట శత్రుత్వంలా ఉంటారని ఎద్దేవా చేశారు. డీసీసీ చైర్మన్ శంకర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాష్‌నేత, రాపోలు జయప్రకాష్, భవానీ రెడ్డి, బాలలక్ష్మీ, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, నారబోయిన రవి ముదిరాజ్, భూడిద లింగయ్యయాదవ్, తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు అచ్చిని ఐలయ్యకురుమ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ ముమ్మాటికీ బీజేపీ మనిషే



విలేకరులతో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీ‌ష్‌రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 18: సీఎం రేవంత్‌రెడ్డి ముమ్మాటికీ బీజేపీ మనిషేనని, బీజేపీలోకి పోతారని కాంగ్రెస్ మంత్రులే లీకులు ఇస్తున్నారని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను నిఖార్సైన ఉద్యమకారుడినని, ఫైటర్‌నని ప్రజల కోసం ఎన్నిసార్లు అయినా జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. తనను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదన్నారు. పదవి నిలబెట్టుకోవడానికి ఒకరు, పదవి తెచ్చుకోవడానికి మరొకరు పొద్దున లేస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బూట్లను గుంజుకుని కోమటిరెడ్డి బ్రదర్స్ తూడుస్తున్నారని విమర్శించారు. కోమటిరెడ్డి సోదరులకు నడుమంత్రపు సిరి వచ్చిందని, దీంతో వారు ఆగడం లేదన్నారు. నల్లగొండ జిల్లా రైతులను మోసం చేసి సాగర్ నీటిని ఆంధ్రాకు అమ్ముకుని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ నుంచి ముడుపులు తీసుకుని బతికారన్నారు. వైఎస్ భిక్షతో బతికిన వీళ్ల అవాక్కులు చెవాక్కులు మాట్లాడుతున్నారని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మునుగోడు ఉప ఎన్నికలో తమ్ముడి కోసం బీజేపీకి ఓటు వేయాలని చెప్పిన వ్యక్తి అని అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఆగర్భ శ్రీమంతులులాగా బిల్డప్ ఇస్తున్నారు, నా చరిత్ర ఏమిటో, మీ చరిత్ర ఏమిటో చర్చకు పెడదామా' అని సవాల్ విసిరారు. కేసీఆర్ జోలికి వస్తే ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. సమావేశంలో జడ్పీచైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి ఉన్నారు.

21న బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి ఎంపికలు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 18: సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 21వ తేదీన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు హఫీజ్‌ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-18 క్రీడాకారులు అర్హులని తెలిపారు. హైద్రాబాద్‌లో ఈ నెల 25, 26, 27వ తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

స్వల్పంగా పెరిగిన మూసీ నీటిమట్టం



మండు వేసవిలోనూ నీటితో కళకళలాడుతున్న మూసీ ప్రాజెక్టు

కేతేపల్లి, ఏప్రిల్ 18: వేసవిలో ప్రాజెక్టులు, చెరువులు, కుంటల నీటి మట్టాలు తగ్గుతూ ఉంటాయి. ఇందుకు భిన్నంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద నీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టు నీటిమట్టం రెండు అడుగుల మేర పెరిగింది. 645 అడుగులు (4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు ఈ నెల మొదటి వారంలో సాగునీటి విడుదలను నిలిపి వేసే నాటికి ప్రాజెక్టు నీటిమట్టం 620అడుగులు (0.496టీఎంసీలు) చేరింది. ఈ క్రమంలో మూసీ నది ఎగువన గల కత్వలు, ఫీడర్ ఛానళ్ల ద్వారా మళ్లించిన హైదరాబాద్ నుంచి వచ్చే డ్రైనేజీ, వృథా నీటితో రామన్నపేట, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాల్లోని పలు చెరువులు, కుంటలు నిండు ప్రస్తుతం అలుగు పోస్తున్నాయి. ప్రస్తుతం ఈ నీరంతా దిగువన గల మూసీ ప్రాజెక్టుకు చేరుతుండడంతో వారం రోజులుగా ప్రాజెక్టుకు దాదాపు 200క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో కొనసాగుతోంది.

ఉదయ సముద్రానికి నీటి నిలిపివేత

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 18: అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పానగల్ ఉదయసముద్రానికి తాగునీటి అవసరాలకోసం ఈ నెల 1వతేదీ నుంచి నీటి విడుదల కొనసాగించిన అధికారులు గురువారం నిలిపివేశారు. దీంతో హైదరాబాద్ జంటనగరాలకు 525 క్యూసెక్కులు, మిషన్‌భగీరథకు 45 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. అదేవిధంగా పుట్టంగండి జీరో పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన అత్యవసర 10 మోటర్లలో 600 హెచ్‌పీ మూడు మోటర్లు, 300 హెచ్‌పీ రెండు మోటర్లు ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో 420 క్యూసెక్కుల నీటిని గ్రావిటీ కాల్వ ద్వారా పుట్టంగండి పంప్‌హౌస్‌కు తరలిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ) అధికారులు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో అత్యవసర 10 మోటర్లను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతం పుట్టంగండి పంప్‌హౌస్ నుంచి రెండు మోటర్ల ద్వారా 800 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాల్వ ద్వారా అక్కంపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తున్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సులభం

మిర్యాలగూడ, ఏప్రిల్ 18: ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే నివారణ సులభమని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు హరీష్ కంచర్ల అన్నారు. క్యాన్సర్ వ్యాధిపై నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రతి ఏటా 7.50లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, వారిలో 4.50లక్షల మంది మృతిచెందుతున్నారని వివరించారు. ముందస్తుగా గురిస్తే క్యాన్సర్‌ను నూరు శాతం నయం చేయవచ్చునన్నారు. 1-3 స్టేజీలలో ఉన్న రోగిని చికిత్స ద్వారా కాపాడవచ్చని, నాలుగో దశలో ఉన్న వారినికూడా కొన్ని రకాల క్యాన్సర్లను నయం చేయడానికి వీలుంటుందన్నారు. మహిళలకు ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా సోకుతున్నాయన్నారు. 40 సంవత్సరాలు పై బడిన మహిళలు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే మంచిదని సూచించారు. అన్ని పట్టణాల్లో వీటికి సంబంధించి నానసోగ్రఫీ, పాఫ్సియర్ టెస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.2వేల ఖర్చుతో ఈ పరీక్షలు చేయించుకోవచ్చునన్నారు. వ్యాధిని తొలి దశలో గురిస్తే పూర్తిగా తగ్గించవచ్చన్నారు. తొమ్మిదేళ్ల వయసులోని చిన్నారులకు క్యాన్సర్‌ను అరికట్టేందుకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్ నివారణకు అత్యంత అధునాతనమైన కీమో థెరపి, బోన్‌మ్యారో, ఇమ్యూనో థెరపీ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాన్సర్ సోకకుండా సరైన డైట్ తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. పొగతాగడం, మత్తు పదార్థలు, మాదకద్రవ్యాల సేవనం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పరమేశ్, రాంప్రకాశ్, డాక్టర్ బాలజీ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ హరీష్ కంచర్ల

గుట్టలో శాస్త్రోక్తంగా నిత్య పూజలు



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 18: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. వేకువ జామున సుప్రభాతసేవతో స్వామిఅమ్మవారలను మేల్కొపిన అర్చక స్వాములు స్వయం భూవులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న పాతగుట్ట స్వామి అమ్మవార్లకు నిత్య పూజలు చేపట్టారు. అదేవిధంగా శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిగాయి. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.13,89,412ల ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. శివాలయంలో సీతారామచంద్ర స్వామివారి వసంతోత్సవాలు నిర్వహించారు. నిత్యారాధనల అనంతరం హనుమంతు మూలమంత్ర జపములు, దశశాంతి పంచసూక్తి పారాయణాలతో పాటు అభిషేకం, ఆధ్యాత్మిక రామాయణ పారాయణం, అష్టోత్తర శతనామార్చనలు జరిగాయి. మంగళ వాయిద్యాల మధ్య పట్టువస్త్రాలు, వజ్రవైడూర్యాలతో స్వామి అమ్మవార్లను అలంకరించి యాగశాలకు తరలించి, శైవాగమ రీతిలో హోమం జరిపి ప్రత్యేక పీటపై అధిష్ఠించి సీతారామచంద్ర స్వామి పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకుడు రామరావు, పూజారి శ్రీధరశర్మ న్నారు.

21న వాసవీ నిత్యాన్నదాన సత్రం ప్రారంభం

యాదాద్రి, ఏప్రిల్ 18(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట సమీపంలోని సురేంద్రపురిలో నిర్మించిన అత్యాధునిక వసతుల సముదాయం, యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వాసవీ నిత్యాన్నదాన సత్రం, వృద్ధాశ్రమం ట్రస్ట్ నూతన భవనాన్ని ఈ నెల 21న చిన్న శ్రీమన్నారాయణ రామనుజ జీయర్‌స్వామితో ప్రారంభించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆయిత రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ తెలిపారు. యాదగిరిగుట్ట ట్రస్ట్ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 21న నూతన భవనంలో ఉదయం 8.55 గంటలకు వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామిచే నిర్వహిస్తున్నామని తెలిపారు. సాయంత్రం 6.30గంటలకు చినజీయర్ స్వామి చేత నూతన భవనం ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 19నుంచి 21వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణానికి దివంగా కుందా సత్యనారాయణ ఎకరం స్థలం దానం చేశారని తెలిపారు. సమావేశంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు మంచాల ప్రభాకర్, సహాయ కార్యదర్శి చీల విజయ్‌కుమార్, ఆయిత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన మన ఊరు.. బడి పనులు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు గత ప్రభుత్వం 'మన ఊరు మన బడి' కార్యక్రమాన్ని రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించింది. గుండాల మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలలను దశల వారీగా ఎంపిక చేసి, పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్లకు డబ్బులు రాకపోవడంతో పనులను మధ్యలోనే నిలిపివేశారు.
- గుండాల



వెల్మజాలలో అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గది, మర్రిపడగలో ప్రారంభం కాని పనులు

మండలంలోని 9 పాఠశాలలు ఎంపిక కాగా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మాత్రమే పనులు పూర్తి కాగా కొన్ని పాఠశాలల్లో మాత్రం పనులు మధ్యంతరంగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వం చేపట్టిన పనులు ఈ ప్రభుత్వంలో కొనసాగుతాయా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.25,70,477 , సీతారాంపురం ప్రాథమిక పాఠశాలకు రూ.9,61,672, వెల్మజాల జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలకు రూ.39,41,849, పెద్దపడిశాల జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలకు రూ.48,77,185, పెద్దపడిశాల ప్రాథమిక పాఠశాలకు రూ.8,41,921, బండకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.18,64,647 కేటాయించారు. పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.34,94,279 మంజూరయ్యాయి. ఇప్పటి వరకు పనులు మాత్రం ప్రారంభించలేదు. దీంతో శిలాఫలకానికే పరిమితమైంది. మండలంలోని మర్రిపడగ ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.11,82,673 మంజూరైనప్పటికీ అదనపు తరగతి గదులను నిర్మించడం కోసం ఉన్న గదిని కూల్చివేసి పనులు మాత్రం ప్రారంభించలేదు. చేసిన పనులకు సకాలంలో నిధులు విడుదల కావడం లేదని, అందుకే పనులు చేయడం లేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు



మన ఊరు మన బడి ద్వారా చేపట్టిన పనులు మధ్యలో నిలిచిపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే అధికారులు ప్రత్యేక శ్రద్ధ చేసుకుని పనులను పూర్తి చేయాలి.
- రావుల మల్లేశం, మాజీ సర్పంచ్, పెద్దపడిశాల

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తా

మన ఊరు మన బడి ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేసేవిధంగా చూస్తాను. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి సమస్యను పరిష్కరిస్తాను. - శ్రీధర్ ఎంఈవో, గుండాల మండలం

మార్కెట్ యార్డు పనులకు మోక్షం ఎప్పుడో?

10నెలలు గడిచినా పూర్తికాని పనులు



పిల్లర్స్ గుంతలకే పరిమితమైన మరుగుదొడ్ల నిర్మాణం, అర్ధాంతరంగా నిలిచిన కవరింగ్ షెడ్

చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 18: చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల కోసం చేపట్టిన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే 10 నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తి చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2023 ఆగస్టులో 2.04 కోట్ల ఏఎంసీ నిధులతో రైతులకు సంబంధించిన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను మొదలు పెట్టారు. రైతులు పండించిన తృణ ధాన్యాల నిల్వ కోసం రూ .1.30 కోట్లతో చేపట్టిన గాల్ వాల్యూమ్ రూఫ్ షెడ్(కవరింగ్ షెడ్) నిర్మాణ పనులు నెలల తరబడి సాగుతూనే ఉన్నాయి. కవరింగ్ షెడ్ నిర్మాణ పనులు రూఫ్ లెవెల్‌కు వచ్చి నిలిచిపోయాయి. పిల్లర్స్‌పై రేకులను వేసి, వదిలి వేశారు. రూ.21లక్షలతో చేపట్టిన సామూహిక మరుగు దొడ్ల నిర్మాణ పనులను పిల్లర్ గుంతలతోనే వదిలి వేశారు. రూ.53 లక్షలతో చేపట్టిన సీసీ కల్లం నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఏఎంసీ అధికారులు ఇచ్చిన హామీలు 10నెలలు గడుస్తున్నా పూర్తి కావడం లేదని రైతు సంఘం మండల అధ్యక్షుడు బూరుగు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవలే సదరు కాంట్రాక్టర్ రూ.70లక్షల బిల్లును క్లియర్ చేసుకున్నట్టు సమాచారం. నిర్మాణ పనులు మాత్రం ముందుకు కదలడం లేదు.

అధికారుల నిర్లక్ష్యంతోనే జాప్యం...



మార్కెట్ యార్డులో రూ. 2.04 కోట్లతో చేపట్టిన మౌళిక సదుపాయాల కల్పన నిర్మాణ పనులు అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే జాప్యం జరుగుతున్నాయి. రైతులకు చెందిన తృణ ధాన్యాల నిల్వ కోసం చేపట్టిన కవరింగ్ షెడ్‌తో పాటు సీసీ కల్లం నిర్మాణ పనులను అర్ధాంతరంగా వదిలి వేశారు. మురుగు దొడ్ల నిర్మాణ పనులను పిల్లర్ గుంతలలోనే వదిలి పెట్టారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలి. రెండు నెలల్లో నిర్మాణ పనులను పూర్తి చేయించని పక్షంలో మార్కెట్ యార్డులో రైతులతో ధర్నా నిర్వహిస్తాం.
- కంది లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు, చౌటుప్పల్

నిర్మాణ పనుల్లో కొంత జాప్యం

రూ. 2.04 కోట్ల తో చేపట్టిన మౌళిక సదుపాయాల నిర్మాణ పనులలో కొంత జాప్యం జరుగుతోంది. ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. రైతులకు ప్రత్యామ్నాయంగా మరుగు దొడ్లను ఏర్పాటు చేయించాం. మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నాం.
- రవీందర్ రెడ్డి, ఏఎంసీ సెక్రటరీ, చౌటుప్పల్

ప్రజల్లో ఆత్మస్థైర్యం పెంచడానికే ఫ్లాగ్‌మార్చ్: ఏసీపీ

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 18: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గుట్టలో గురువారం పోలీసులు కేంద్ర బలగాలతో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి గాంధీనగర్ వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజల్లో ఆత్మస్థైర్యం పెంచడానికి, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని, తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. సీఐ రమేష్, ఎస్ఐలు ఉదయ్‌కిరణ్, చంద్రశేఖర్ ఉన్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించాలి


రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 18: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐతరాజు లింగస్వామి, ఐతరాజు లక్ష్మయ్య, వెంగలి భీమిరెడ్డి, బత్తుల లక్ష్మీ నరసింహ, బట్టు ముత్యాలు తమ తమ అనుచరులతో గురువారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ నాయకులు బద్రి లింగయ్య, రాచకొండ భార్గవ్, వల్లబోతు నారాయణ, బత్తుల శ్రీహరీ, గణేష్, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సాధించిన ఘనత సీపీఎందే


ఉపాధిహామీ కూలీలకు కరపత్రాలను అందజేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి రూరల్, ఏప్రిల్ 18: ఉపాధి హామీ చట్టాన్ని పోరాడి తీసుకువచ్చిన సీపీఎంను బలపరచాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ ఉపాధి కూలీలను కోరారు. గురువారం మండలంలోని పెంచికల్‌పహాడ్, అనాజిపురం గ్రామాల్లో సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండమడుగు నరసింహ, జె.వెంకటేష్, దాసరి పాండు, దయ్యాల నరసింహ, ఎదునూరి మల్లేశం, అబ్దుల్లాపురం వెంకటేష్, భిక్షపతి, బాలయ్య, స్వామి, బాలరాజ్ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

అడ్డగూడూరు, ఏప్రిల్ 18: మండలంలోని వెల్దేవి గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్థుల ఐకమత్యంతో కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని అన్నారు. ఆలయ భూదాతలు తీపిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, తీపిరెడ్డి మల్లారెడ్డిని గౌడ కులస్థులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, గౌడ కులస్థులు, గ్రామస్థులు ఉన్నారు.

కూరెళ్లలో 22 నుంచి విగ్రహాల ప్రతిష్టాపనోత్సవాలు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 18: మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఈనెల 22 నుంచి 24 వరకు శివాలయం, రామాలయంలో మూలవిరాట్‌ల విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల కరపత్రాలను గురువారం గ్రామస్థులు విడుదల చేశారు. 22న వైదిక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమై 23న ధాన్యాధివాసం 24న యంత్ర స్థాపన, విగ్రహాల ప్రతిష్టలు, సీతారాముల కల్యాణం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలోకమిటీ సభ్యులు బాషబోయిన ఉప్పలయ్య, పాపయ్య, బాలాజీ, యాదిరెడ్డి, స్వామి, సత్యనారాయణ ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత


యాదగిరిగుట్ట మండలం కొత్తగుండ్లపల్లిలో హోమంలో పాల్గొన్న భక్తులు

భువనగిరి రూరల్, ఏప్రిల్ 18: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బుచ్చిదాసు ఆశ్రమం పీఠాధిపతి శంకరానంద స్వామీజీ అన్నారు. గురువారం మండంలోని బీఎన్.తిమ్మాపూర్‌లో వెంకటేశ్వర శ్రీరామ శ్రీకృష్ణ దేశాలయంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగా వైభంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణ తంతును తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రావుల నందు, ఉన్నందాస్, గండయ్య, జిన్న మల్లేష్, జిల్లా నరసింహ, పూజారీ శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

గుట్టలో దుర్గామాత వేడుకలు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని కొత్తగుండ్లపల్లిలో దుర్గామాత ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా అమ్మవారికి గురువారం జలాధివాసం, ధాన్యాధివాసం చేసి హోమాలు నిర్వహించారు. ఈ నెల 19న అమ్మవారి విగ్రహప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 20న అమ్మవారికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యుడు ఆరె శ్రీధర్, జి.ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన సీతారాముల కల్యాణోత్సవం

చౌటుప్పల్ టౌన్ : పట్టణంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన కల్యాణోత్సవాలు గురువారంతో ముగిశాయి. సుప్రభాతం, నిత్యపూజ, తెప్పోత్సవం, చక్రతీర్థ స్నానం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, డైరెక్టర్లు గుర్రం వెంకటేశం, కామిశెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీలతా శ్రీనివాస్‌చారి, తూర్పాటి నర్సింహ, మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీజేపీ మండల ఇన్‌చార్జ్ జి.సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం


భాస్కర్‌రెడ్డికి పార్టీ కండువా కప్పుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

వలిగొండ/ మోత్కూరు/ అడ్డగూడూరు, ఏప్రిల్ 18: దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా పలు మండలాల్లో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. గురువారం వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామంలో బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సీఎన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రాచకొండ కృష్ణ, మండల ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్, నాయకులు సంతోష్, రంజిత్‌రెడ్డి, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రామకృష్ణ, అంబరీష్, భాను ప్రకాష్ పాల్గొన్నారు. మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం, వెంకటేశ్వరకాలనీ, పద్మశాలికాలనీల్లో బీజేపీ సీనియర్ నాయకులు కొణతం నాగార్జునరెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, గౌరు శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు గుజ్జ సోమనర్సయ్య, ఏనుగు జితేందర్‌రెడ్డి, ముత్తినేని తిరుమలేష్, ఎడ్ల రాము, గొడుగు చంద్రమౌళి, ఎన్.మత్స్యగిరి, శివ, సత్యనారాయణ, దయాకర్ పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఆర్థిక సాయం

అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ రూ.10వేలు కానుకగా పంపగా, వివాహ వేడుకకు బీజేపీ మండల నాయకులు హాజరై పెళ్లికానుకను అందజేశారు. పెళ్లికుమార్తె కుటుంబ సభ్యులు బూర నర్సయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కూరకుల వెంకటేశ్వర్లు, సైదులు, బీరుమల్లు, కుమారస్వామి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్‌రెడ్డి బీజేపీలో చేరిక

వలిగొండ: మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు బద్దం భాస్కర్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి గురువారం హైదరాబాద్‌లో బీజేపీలో చేరారు. ఆయనకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీ.ఎస్ఎస్‌ప్రభాకర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి రూరల్, ఏప్రిల్ 18: మారుమూల గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచుల ఫోరం మండలమాజీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వడపర్తి గ్రామంలో మేడ్చల్ మెడిసిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ పరీక్షలు కంటి, చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలపై బాధపడుతున్న రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు దస్తగిరి రంజిత, రమ్య, సౌమ్య మార్కెట్ ఇన్‌చార్జి బాబుగౌడ్, శేఖర్, బాలకృష్ణ సిబ్బంది ఉన్నారు.

గురుకుల పాఠశాల పరీక్షలు వాయిదా


పాఠశాలలో తినుబండారాలను పరిశీలిస్తున్న నాయకులు

భువనగిరి టౌన్, ఏప్రిల్ 18: భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వార్షిక పరీక్షలను అధికారులు వాయిదావేశారు. ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన పరీక్షలు 23తో ముగియాల్సి ఉంది. కానీ పాఠశాలలో నెలకొన్న ఘటనల నేపథ్యంలో వాయిదా వేస్తున్న తెలిపారు. ఇప్పటివరకు 5, 6, 7, 8, 9వ తరగతులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పరీక్షలు పూర్తి కాగా మరో మూడు పరీక్షలను విద్యార్థులు రాయాల్సి ఉంది. కానీ విద్యార్థులు పరీక్షలు రాయలేని పరిస్థితుల్లో ఉండటంతో మిగతా మూడు పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు శుక్రవారం అధికారులు ప్రకటించారు. ఈ నెల 24న వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. దీంతో వాయిదాపడిన మూడు పరీక్షలను వేసవి సెలవుల్లోపు ఒకే రోజున నిర్వహించాలా? లేక 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలో నిర్వహించి విద్యార్థులందరినీ పైతరగతులకు పంపాలా? అని అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే పలువురు విద్యార్థులు ఇంటి బాట పట్టగా 376 మంది విద్యార్థులకు గురువారం నాటికి కేవలం 31 మంది మాత్రమే ఉన్నారు. బీజేవైఎం బృందం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అధికారుల నిర్లక్ష్యం: సీపీఐ

భువనగిరి రూరల్, ఏప్రిల్ 18: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం మార్కెట్ కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పుట్ట రమేష్, మల్లేశం, లక్ష్మయ్య, శంకర్, నరసయ్య ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలను అరికట్టాలి: రైతు సంఘం

మోత్కూరు : ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మార్కెట్లలో కార్యదర్శులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు.

చికిత్స పొందుతూ ఏపీఎం లింగయ్య కన్నుమూత

భువనగిరి రూరల్, ఏప్రిల్ 18: అనారోగ్యంతో బాధ పడుతూ భువనగిరి మండలం ఐకేపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గంట లింగయ్య (45) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. లింగయ్య గత నాలుగు సంవత్సరాల నుంచి భువనగిరి ఐకేపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజరుగా విధులు నిర్వహిస్తున్నాడు. సంవత్సరం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందాడు. లింగయ్య మృతి పట్ల డీఆర్‌డీవో ఎంఏ కృష్ణన్, అడిషనల్ డీఆర్‌డీవో సురేష్‌కుమార్, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

ఐఫోన్ ఆశచూపి.. రూ.25వేలకు టోకరా

భువనగిరి రూరల్, ఏప్రిల్ 18: భువనగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన ఓ యువకుడు సైబర్ నేరగాళ్లకు మోసపోయాడు. భువనగిరి రూరల్ ఎస్ఐ వి సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఓ యాప్‌లో ఐఫోన్ ఆఫర్ ఉందంటూ నమ్మబలికి అతని నుంచి సైబర్ నేరగాళ్లు రూ.25,140 కాజేశారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారినపడితే వెంటనే 1930కి ఫోన్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచించారు.

మేకల పాక దగ్ధం: రూ.40వేలు నష్టం

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18: మండల కేంద్రంలో ఎల్మినేటి పుల్లయ్య అనే మేకల కాపరికి చెందిన మేకల పాక ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం వరికొయ్యలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో కాలుకుంటూ పుల్లయ్య మేకల పాకకు మంటలు వ్యాపించి అంటుకున్నాయి. అది చూసిన చుట్టుపక్కల యువకులు, మోత్కూర్ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆర్పారు. కానీ అప్పటికే గుడిసె పూర్తిగా కాలిపోయింది. ఈప్రమాదంలో రూ.40వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

ప్రశాంత్ కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ డిమాండ్


భూదాన్‌పోచంపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 18: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ సంఘటనలో మృతి చెందిన చిన్నలచ్చి ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, నిరుపేద కుటుంబం అయినందున వారికి ఒక ఇల్లు నిర్మించి ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంత్ మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, ఇది ప్రభుత్వ హత్యేనని ఆయన అన్నారు. విద్యార్థి మృతికి కారకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గురుకులాల్లో చదివితే తమ పిల్లల భవిష్యత్తు ఎంతో ఎత్తుకు ఎదుగుతుందని తల్లిదండ్రులు కలలు కంటున్నారని కానీ, హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో పిల్లల జీవితం మధ్యలోనే ముగుస్తోందన్నారు. కుటుంబాన్ని ఆదుకునేందుకు బీజేపీ పక్షాన ప్రభుత్వంతో పోరాడుతామన్నారు. దళిత విద్యార్థి మృతి చెందితే కనీసం చివరి చూపు కోసం బంధువులు వస్తే అంత్యక్రియలకు రాకుండా పోలీసులతో అడ్డుకున్నారని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాయేష్, జిల్లా చేనేతసెల్ కన్వీనర్ గంజి బస్వలింగం, జిల్లా నాయకులు చెరుకు వెంకటేశం, మేకల చొక్కారెడ్డి, తండ రమేష్‌గౌడ్, పట్నం కపిల్, బుగ్గ దేవేందర్, దయ్యాల కుమార్, గొలనుకొండ ప్రభాకర్, ఉప్పునూతల జగదీష్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి : శివకుమార్

భూదాన్‌పోచంపల్లి : సాంఘిక సంక్షేమ గురుకులంలో కలుషిత ఆహారంతో ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థి నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నారనిబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ పట్టణ కమిటీ, యువమోర్చా, దళితమోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాయేష్‌కుమార్, చేనేత సెల్ కన్వీనర్ గంజి బస్వలింగం, తండ రమేష్‌గౌడ్, ఏలె శ్రీనివాస్, ప్రభాకర్, బడుగు శ్రీకాంత్, చెర్కు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ద్వారా రూ. 20వేలు ఆర్థిక సాయాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల, పట్టణ అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్, డి సాయేష్‌కుమార్ అందజేశారు.

కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి: బీఆర్ఎస్

భువనగిరి రూరల్: అధికారుల నిర్లక్ష్యంతో మృతి చెందిన గురుకుల విద్యార్థి ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బీఆర్ఎస్ యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిల్వర్ మధు డిమాండ్ చేశారు. భువనగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆ పేద విద్యార్థి మృతి చెందాడని ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాయని హెచ్చరించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఏఐఎస్ఎఫ్

మోత్కూరు : గురుకుల పాఠశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ కోరారు. గురువారం మోత్కూరు సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, బీసీ సంక్షేమ హాస్టల్‌ను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి, వంటలను పరిశీలించారు. ఇటీవల మృతి చెందిన విద్యార్థి ప్రశాంత్ చిత్రపటానికి వారు నివాళులర్పించారు. ఈ సమందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు నాయకులు శ్రద్ధచూపి వసతులు కల్పించాలన్నారు. మచ్చ వినయ్, రాంపాక చందు, శివ, సంతోష్ పాల్గొన్నారు.

CLASSIFIEDS

వధువు కావలెను

★ ఆర్యవైశ్య అమ్మాయి కావలెను. 1వ ఆర్యవైశ్య అబ్బాయి 35, M.Sc, M.Ed., ప్రైవేట్ లెక్చరర్, 20+20= 40 వేలు, ఆస్తి 90 లక్షలు నల్లగొండ. సెల్ : 91213 25068, M9, హౌజింగ్ బోర్డు మునుగోడు రోడ్
AJY_

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208
AJV_182865

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST
9985413656
9985413365
SURYAPET DIST
9703618713,
9985401015
YADADRI BHONGIRI DIST
9177572576